# పేటలో వైఎస్సార్ కి ఘన నివాళి



నారాయణపేట టౌన్ జూలై 8(వుదయం ప్రతినిధి) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని సివిఆర్ భవన్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. ముఖ్యంగా ఆరోగ్యశ్రీ 108 అంబులెన్స్ 104 లాంటి పథకాలు ఏ ప్రభుత్వం ఉన్నా నేటికీ అమలు కావడం వైయస్సార్ పనితీరుకు నిదర్శనం అన్నారు. పేద ప్రజలకు ఉపయోగపడే అనేక సంక్షేమ పథకాలను వైయస్సార్ అమలు చేసి ప్రజల్లో జరగని ముద్ర వేశారన్నారు. ముఖ్యంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం దేశ వ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించింది అన్నారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ లాంటి ఎన్నో పథకాలు పెట్టి విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాడని వైయస్సార్ సేవలను కొనియాడారు. వైయస్సార్ ఆశయ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎండి సలీం, ఎమ్మెల్యే వ్యక్తిగత పిఏ చిట్టెం మాధవరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ బోయ శరణప్ప, మహిమూద్ ఖురేషి,యూసుఫ్ తాజ్, పళ్ళ అనిల్, మారుతీ,ఎరుకల వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు.

**-రేవూరి ప్రకాశ్ రెడ్డి ఎమ్మెల్యే.**



పరకాల జులై 8 (వుదయం ప్రతినిధి): దామర మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామాల వారిగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పై అధికారులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే మంజూరు అయిన ప్రతి ఒక్కరు ఇంటి నిర్మాణ పనులు చేపట్టి త్వరగా పూర్తిచేసెలా చర్యలు చేపట్టాలని అ ది , కా ం ు ల ు ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వారం రోజుల్లోగా ప్రారంభించకుంటే వారి మంజూరు ని రద్దు చేసి అర్హత కలిగిన వారికి ఇస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై నిర్లక్ష్యం వహించవద్దని,ప్రభుత్వ నిబంధనల మేరకు ఇండ్లు నిర్మించుకొని ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు గృహప్రవేశం చేసి కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవించేలా ప్రోత్సహించాలని అధికారులను కోరారు.

# వన మహోత్సవంలో భాగంగా మొక్కలు


**-నాటిన కాంగ్రెస్ శ్రేణులు**



న్యూస్ కొండపాక జ్రూలై 08 (వుదయం ప్రతినిధి): పర్యావరణాన్ని కాపాడుతూ, వర్షాలు సక్రమంగా పడడానికి దోహదపడేందుకు చెట్ల పెంపకం ఎంతో అవసరమని భావించిన ప్రభుత్వం ఈ వర్షాకాల సమయంలో మొక్కల పెంపకాన్ని మొదలుపెట్టిన విషయం తెలిసిందే. మానవ జీవిత మనుగడకు చెట్ల ప్రాముఖ్యత ఎంతో ఉందంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజు కొండపాక మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయకుమార్ ఆధ్వర్యంలో మొక్కలు నా దిన అనంతరం ఆయన మాట్లాడుతూ చెట్లు మానవాళి జీవితంలో ఎంత ఉపయోగకరమని చెట్లను పెంచాలి తప్ప నరికి వేయకూడదని, పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఏర్పుల మల్లేశం, ఆత్మ కమిటీ డైరెక్టర్ పబ్బోజు వీర బ్రహ్మం, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్, అంకిరెడ్డిపల్లి మాజీ ఉపసర్పంచ్ నర్సింగారావు, తిమ్మారెడ్డి పల్లి గ్రామ అధ్యక్షులు ç‹VŸ²ˆ%o%, ఎన్ఎస్ యుఐ

# సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న అయిజ మండల గ్రంధాలయం

**-బి ఆర్ ఎస్ వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య**



అలంపూర్ జూలై 08 (వుదయం ప్రతినిధి) అయిజ మండల కేంద్రంలోని గ్రంథాలయంను బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో విజిట్ చేసి పాఠకులతో పలు సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ రోడ్డు పక్కన ఉండడం వలన సౌండ్ పొల్యూషన్, విపరీతమైన డస్టు లోపలికి రావడం వల్ల చాలా ఇబ్బందికరంగా ఉందని పాఠకులు ఆవేదన చెందుతున్నారని అన్నారు. అదేవిధంగా కూర్చోవడానికి సరిగా కుర్చీలు, ప్యాడ్స్ లేవని ఆవేదన చెందుతున్నారని తెలిపారు. కిరాయి బిల్డింగు అయినప్పటికీ బాత్రూం లేకపోవడం వల్ల చాలా ఇబ్బందికరంగా ఉందని, ఈ బిల్డింగును సౌకర్యాలు ఉన్న చోటుకు తరలించి వసతులు కల్పించాలని అని అన్నారు. ఇప్పుడున్న సెక్రటరీ గానీ చైర్మన్ గానీ మండల కేంద్రాల్లో ఉన్నటువంటి గ్రంథాలయాల పైన పర్యవేక్షణ చేయకపోవడం దుర్మార్గమన్నారు. ఇక్కడ ఉన్నటువంటి లైబ్రరీయన్ రెగ్యులర్ గా రాకపోవడం వల్ల లైబ్రరీ పరివేక్షణ క్షిణించిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులు చదువుకునేటువంట ి గ్రంథాలయాలను కూడా పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. తక్షణమే ప్రతి మండలంలో గ్రంధాలయాలకు సొంత బిల్డింగ్ లను నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాధవ్, రాజు, చంద్రశేఖర్, రామకృష్ణ, పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇడుపులపాయ వద్ద షర్మిల తో వైఎస్ఆర్ కి ఘన నివాళులర్పించిన మల్లేష్ గౌడు.



పరకాల జులై 8 (వుదయం ప్రతినిధి): దివంగత మాజీ ముఖ్యమంత్రి పేద ప్రజల గుండెచప్పుడు ప్రజా సంక్షేమ కోసం అనేక విప్లవాత్మక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కొత్త నిర్వచనం చెప్పి. రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతును రాజు ను చేయాలనే ఆలోచనతో అనేక ప్రజల కోసం ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అన్నదాతల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా వైయస్సార్ గారాల కూతురు ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలతో ఇడుపులపాయలో గల వైయస్సార్ ఘాటు వద్ద ఘన నివాళులు అర్పించిన కాంటెస్టేడ్ ఎమ్మెల్యే ఆముదంలపల్లి మల్లేష్ గౌడు.

# ఘనంగా జనహృదయనేత వైయస్ 76వ జన్మదిన వేడుకలు



వరంగల్/రాయపర్తి జూలై 8( వుదయం ప్రతినిధి) : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్య, వైద్యం, బడుగు బలహీన వర్గాల ప్రజా సంక్షేమం ఆరోగ్యశ్రీ, 108, ఫీజు రియంబర్స్మెంట్ , జలయజ్ఞ పేదవాడి సంక్షేమం నిరంతరం కృషి చేసిన మహనీయుడు స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జలయజ్ఞ ప్రదాత వైయస్ రాజశేఖర్ రెడ్డి ???? వ జయంతి పురస్కరించుకొని మహనీయుడీ చిత్రపటానికి పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ టిఎంసి కృష్ణమాచార్యులు,రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్,పార్టీ మండల సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు,యూత్ నాయకులు,పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అయిజలోని కాకతీయ ప్రైవేటు పాఠశాల బస్సును సీజ్ చేసిన అధికారులు




అలంపూర్ జూలై 08 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలోని కొత్తబస్టాండు సమీపంలో ఉన్న కాకతీయ మెమోరియల్ స్కూల్ బస్సును అధికారులు సీజ్ చేశారు. జిల్లా ట్రాన్స్పోర్టు అధికారులు సోమవారం సాయంత్రం ఆకస్మిక దాడులు చేశారు. పాఠశాల లకు చెందిన బస్సులను పరిశీలించారు. బస్సుల యొక్క ఫిట్నెస్, అనుమతులు పరిశీలించటం జరిగింది. ఈ మేరకు పట్టణంలోని కాక తీయ మెమోరియల్ స్కూల్కు చెందిన బస్సుకు అనుమతులు సక్రమంగా లేని కారణంగా సీజ్ చేసినట్లు డీటీఓ వెంకటేశ్వరరావు తెలిపారు. టీఎస్ 33 టీ 1998 నెంబరు గల బస్సును సీజ్ చేశామన్నారు.

# జిల్లా అడిషనల్ కలెక్టర్, ఎమ్మెల్యే ని ఆహ్వానించిన

**-జిల్లా డిడిఎన్ఎస్ సెలెక్షన్ కమిటీ మెంబర్ చక్రవర్తి చార్యులు**



గద్వాల జూలై 08 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో జిల్లా డిడిఎన్ఎస్ సెలెక్షన్ కమిటీ మెంబర్ చక్రవర్తి ఆచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు మంగళవారం పంచకుండాత్మక, రుద్ర, కుబేర, పాశుపత హెూమం జూలై 14, 15 ,16 తారీకులలో నిర్వహించే యజ్ఞంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మి నరసింహరావు ను, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ని పాల్గొనాలని కరపత్రం ఇవ్వడం జరిగింది. ఇందులో గద్వాల జిల్లా డిడిఎన్ఎస్ సెలెక్షన్ కమిటీ మెంబర్ చక్రవర్తి చార్యులు, వివిధ మండలాల అధ్యక్షులు అర్చకులు, తదితరులు పాల్గొన్నారు

# నేరాల నియంత్రణలో భాగంగా వాహనాలను తనిఖీలు చేస్తున్న

**-ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు**



గద్వాల జూలై 08 (వుదయం ప్రతినిధి) నేరాల నియంత్రణలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని సంఘాల పార్కు దగ్గర గద్వాల ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు వారి సిబ్బంది విస్తృతంగా వాహనాలు తనిఖీ చేశారు. జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నేరాల నియంత్రణలో భాగంగా వాహనాలను విస్తృతంగా తనిఖీలు చేస్తున్నామని ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు తెలిపారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి పంపుతున్నామని తెలిపారు. వాహనాల తనిఖీలలో భాగంగా గద్వాల జిల్లా ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు తో పాటు వారి సిబ్బంది విష్ణు, రమేష్, రామకృష్ణ, శీను, సుధాకర్, సిబ్బంది ఉన్నారు.

# నర్సంపేట పట్టణ రజక సంఘ నూతన కమిటీ ఎన్నిక.

**-నూతన అధ్యక్షుడిగా కొల్లూరి లక్ష్మీనారాయణ.**



నర్సంపేట జూలై 8( వుదయం ప్రతినిధి) :నర్సంపేట పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ రజక కమ్యూనిటీ హాల్లో నర్సంపేట పట్టణ రజక సంఘ నూతన అధ్యక్ష మరియు కార్యవర్గ సభ్యుల ఎన్నిక జరిగింది. నర్సంపేట మాజి డివిజన్ అధ్యక్షులు రాయరాకుల సారంగపాని ఆధ్వర్యంలో పట్టణ మాజీ అధ్యక్షులు ఐలోని శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఎన్నికలలో కొల్లూరి లక్ష్మీనారాయణను పట్టణ నూతన అధ్యక్షుడిగా, పట్టణ రజక సంఘ ప్రధాన కార్యదర్శిగా తడిగొప్పుల రమేష్, కోశాధికారిగా కొల్లూరి రాము, ఉపాధ్యక్షుడుగా నెల్లుట్ల సాంబయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ రజక సంఘ నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, పట్టణ ఉడ్డి పెద్దమనుషులు కొల్లూరి భాస్కర్, రాయరాకుల శ్రీనివాస్, ఉప్పుల పరమేష్ , గుడికందుల సదానందం, డబ్బాల సంఘ అధ్యక్షులు గుడికందుల రాజు, యూత్ అధ్యక్షులు నెల్లుట్ల శివకుమార్, మరియు పట్టణ రజక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు.

**-కొయ్యడ శ్రీనివాస్ పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.**



పరకాల జులై 8 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణంలో దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి జయంతి సందర్భంగా పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారికి నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ.. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి బడుగు బలహీన వర్గాలకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రైతులకు విద్యార్థి యువకులకు ఎంతోమందికి ఆరోగ్యశ్రీ నుంచి వారికి ఆయుష్షును పెంచిన మహా నాయకుడు రాజశేఖర్ రెడ్డి వారు కాంగ్రెస్ పార్టీకి అనేక సేవలు అందించి ప్రజా సమక్షంలో కోసం పాటుపడే నాయకుడు రాజశేఖర్ రెడ్డి మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమని కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సుమన్వె కమిటీ సభ్యులు చిన్నాల గోనాథ్ ఒంటేరు రామ్మూర్తి మడికొండ సంపత్ చందుపట్ల రాఘవరెడ్డి మెరుగు శ్రీశైలం మడికొండ శీను శీను ఎండి జాఫర్ గొట్టే రమేష్ బొచ్చు భాస్కర్ బొచ్చు శ్రీధర్ ఎండి షఫీ మడికొండ లలిత మహేష్ ఆజి మరియు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రివర్యా వల్లంపల్లి రోడ్డుపై గర్భిణీ స్త్రీ అవస్థలు చూడండి.

**-సీఎం మహిళలకు 60 సీట్లు ఇస్తామన్నారు.**

**-ఇక్కడ మహిళలకు కనీసం రోడ్డు కూడా వేయించడం లేదు.**



నారాయణపేట టౌన్ జూలై 8(వుదయం ప్రతినిధి) మంత్రివర్యా వల్లంపల్లి రోడ్డుపై గర్భిణీ స్త్రీ ఆసుపత్రికి వెళ్ళేందుకు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చూసి కనీసం ఇప్పుడైనా రోడ్డు వేయించండి అంటూ ఆ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వల్లంపల్లి గ్రామం నుండి భర్తతో ఆ గర్భిణీ స్త్రీ ఆటోలో నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి వెళ్లేందుకు మంగళవారం వస్తుండగా వల్లంపల్లి రోడ్డుపై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రోడ్డుపై గుంతలు ఉండటంతో ఆటో ముందుకు సాగకపోగా ఆటోలో నుండి కిందికి దిగి నడుచుకుంటూ వెళ్ళగా భర్త ఆటోను ముందుకు నెట్టారు. దాదాపు కిలోమీటర్ దూరం వరకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నడుచుకుంటూ వెళ్లారు. ఆ సమయంలో గర్భిణీ స్త్రీకి జరగరానిది ఏదైనా జరిగి ఉంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారిమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత 20 సంవత్సరాల నుండి ఈ రోడ్డును ఎవరు పట్టించుకోవడంలేదని ఇప్పటికైనా ప్రస్తుత మంత్రి వాకిటి శ్రీహరి వల్లంపల్లి రోడ్డుపై దయవుంచి రోడ్డు అభివృద్ధి చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చే ఎన్నికలలో 60 సీట్లు మహిళలకు కేటాయిస్తామని ప్రకటిస్తున్న ఇక్కడ మహిళలను మాత్రం చిన్నచూపు చూస్తూ గ్రామానికి వెళ్లేందుకు రోడ్డు సౌకర్యాలు కల్పించకుండా రోడ్డుపై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న మంత్రి మాత్రం పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మహిళా శక్తి సంబరాలు విజయవంతం చేయండి



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/ (వుదయం ప్రతినిధి) డోర్నకల్ పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, లక్ష్యం కొటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే దిశగా ఈనెల 12 , తారీకు నుండి 18 వ తారీకు వరకు , మహిళా శక్తి సంబరాలు విజయవంతం చేయాలని మహిళను డోర్నకల్ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ శంకర్, రాజ్ న్యూస్ ద్వారా తెలిపారు ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. మహిళా శక్తి సంబరాల్లో భాగంగా 18, సంవత్సరాల నుండి 60, సంవత్సరాల మహిళను పొదుపు సంఘంలో చేర్పించి,మహిళల ఎదుగుదలకై తోడ్పడాలని తెలిపారు డోర్నకల్ మండలంలో 15, లక్షల రూపాయలతో మీని గోడౌన్ మంజూరు అయిందని తెలిపారు.. మహిళా శక్తి సంబరాల్లో మహిళలకు కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గ్రామల వారికి అవగాహన సదస్సు నిర్వహిస్తామని తెలిపారు.. మహిళా శక్తి సంబరాల్లో డిప్యూటీ స్పీకర్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ చేతుల మీదుగా పొదుపు సంఘాలకు వడ్డీ లేని రుణాలు చెక్కులను మహిళకు అందజేస్తామని మహిళా శక్తి సంబరాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో స్వర్ణలత సిసి, తదితరులు పాల్గొన్నారు

# గురువారం గురు పౌర్ణమి వేడుకలు

అలంపూర్ జూలై 08 (వుదయం ప్రతినిధి) అయిజ పట్టణంలో వెలసిన శ్రీ అయ్యప్ప, సాయిబాబా ఆలయంలో గురువారం గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా జరుగుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. పూజ కార్యక్రమాలు ఉదయం 5 గంటలకు గణపతి పూజ, ఉ 5.30 గంటలకు పంచామృతాభిషేకం, 7 గంటలకు దుని పూజ, 12 గంటలకు మధ్యాహ్న హారతి, సాయంత్రం 5 గంటలకు సంధ్యా హారతి తదుపరి సాయి పల్లకి సేవ, రాత్రి 8 గంటలకు సేజు హారతి నిర్వహించబడునని తెలిపారు. కావున భక్తాదులందరూ సాయిబాబా ను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించగలరని, దాతల సహకారంతో ఉదయం 9 గంటల నుండి అన్న దాన కార్యక్రమ నిర్వహించబడునని కమిటీ సభ్యులు తెలిపారు.

# మృతుని చిత్రపటానికి పూలమాల కుటుంబ సభ్యులకు పరామర్శ

-పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క.





ఖానాపురం జూలై 8 (వుదయం ప్రతినిధి): మండలంలోని అశోక్ నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు తండ్రి తక్కలపల్లి ఆగారావు అనారోగ్యంతో మృతిచెందగా మృతుని చిత్రపటానికి పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ, గంగారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, జాడి వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరబోయిన మొగిలి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టి సారంగపాణి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్జి శ్రీనివాస్ గౌడ్, గుండ్ల యాకన్న, నాయకులు |ŸÚ\à ం శ్రీనివాస్, రూప్ సింగ్, జాడి అచ్యుతం, పొనుగోటి ప్రవీణ్, జాడి వెంకటేష్, కొట్టెం నర్సయ్య, వేంశెటి రత్నసాగర్, బుర్ర మురళి, గోనెల మురళి, అఫ్జల్, కదురు సారయ్య, బొంపెల్లి అనిల్, జాడి కిరణ్, సార సాంబయ్య, జాడి శ్రీను, మక్క వినోద్, కూస మునెందర్, పోలు రమేష్, పెండ్లి రాజు, మక్క దేవేందర్, కదురు సమ్మయ్య, వాసం పైడి, అలవాల రమేష్,గోనెల నారాయణ, బెజ్జంకి రవి, అలవాల సురేందర్, పడిదల సురేందర్, రాజిరెడ్డి, మోహన్, గాలి మల్లయ్య, భూక్య వీరన్న,బానోత్ మల్లేష్,శివరాత్రి యాకన్న, కుంచం జంపయ్య, అలకుంట రాజు, నడిపేల్లి భరత్, సంపత్ రావు,

నూకల వీరయ్య, సుంకరబోయిన రవి, దొడ్డ కిరణ్, నాంపెల్లి మహేష్, గట్టి రవి, వజ్జ శ్రవణ్, ఇర్ప లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ ద్యేయం : ఎమ్మెల్యే బొజ్జు



జన్నారం, జూలై 8(వుదయం విలేకరి) ప్రజా సమస్యలు పరిష్కరించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ద్యేయమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బోజ్జు పటేల్ అన్నారు.మంగళవారం ఉదయం జన్నారం మండల కేంద్రంలో మార్నింగ్ వాక్ కార్యక్రమం నిర్వహించారు.ప్రజల వద్దకు వెళ్లి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.గ్రామాలను అన్ని విధాలుగా సుందరంగా తీర్చిదిద్దేందుకు గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, త్రాగు నీరు అందించేందుకు బోర్లు వేశామని తెలిపారు. పేదల సంక్షేమవే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం పోలీస్ కమిషనర్ తనిఖీలు ప్రజల్లో భరోసా, నమ్మకం పెంపొందించాలి



పెద్దపల్లి జిల్లా: జూలై 8 (వుదయం) ప్రతినిధి : పోలీసులు 24ఐ7 అప్రమత్తంగా ఉండాలని, ఫిర్యాదుదారులకు న్యాయం చేస్తామన్న నమ్మకాన్ని కల్పించాల్సిన బాధ్యత ప్రతీ పోలీస్ అధికారిపై ఉందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. మంగళవారం ఆయన రామగుండం కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్ కాల్వ శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీల్లో భాగంగా పరిశీలించారు. స్టేషన్ చేరుకున్న కమిషనర్‌కు పోలీసులు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం స్టేషన్ పరిసరాలను, సీజ్ చేసిన వాహనాలను, రిసెప్షన్ సెంటర్ ను పరిశీలించారు. స్టేషన్ లోని కేసులు, పెండింగ్, కోర్టు కేసులు, దర్యాప్తులో ఉన్న కేసులపై అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు. అలాగే పోలీస్ సిబ్బంది పని తీరును, వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిధిలోని భౌగోళిక అంశాలు, మావోయిస్టుల చలనం, నేరాల స్వభావం, నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-%"ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారి సమస్యలపై సత్వర స్పందన ఉండాలి. పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో నమ్మకం పెంచే విధంగా కృషి చేయాలి. విజిబుల్ పోలీసింగ్, బిట్, పెట్రోలింగ్ విధుల్లో నిరంతరం అప్రమత్తంగా ఉండాలి," అని సూచించారు. తనిఖీల అనంతరం స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, ఏసీపీ గజ్జి. కృష్ణ, సీఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ వెంకటేష్ పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధికి పెద్దపీట :ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



ఖానాపూర్, జూలై 8(వుదయం విలేకరి) ఖానాపూర్ నియోజకవర్గం,దస్తురాబాద్ మండలం, మహిళలలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు.మంగళవారం దస్తురాబాద్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి,షాది ముభారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని,వడ్డీ లేని రుణాలను అందిస్తుందన్నారు.మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతోనే మహిళ శక్తి క్యాంటీన్లను రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కన్న వారిని చంపుతామంటున్న కొడుకు ఎస్పీకి ఫిర్యాదు.



జగిత్యాల జులై 08 (వుదయం ప్రతినిధి) మేడిపల్లి మండల కేంద్రానికి చెందిన సురకంటి భూమ రెడ్డి.లక్ష్మీ అనే వృద్ధ తల్లిదండ్రులను కొడుకు లింగారెడ్డి కోడలు పుష్పలత మనుమడు రంజిత్ లు చంపుతామని బెదిరింపులకు గురి చేస్తున్నారని మంగళవారం జిల్లా ఎస్పీకి సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా సంఘానికి ఫిర్యాదు చేశారు.ఆ వినతిపత్రాల్లో తమ పేరు మీదున్న భూములను వారి పేరు మీద మార్చాలని రైతు బంధు డబ్బులు వారికే ఇవ్వాలని తరచుగా కొట్టుతూ చంపుతామని బెదిరింపులు చేస్తున్నందున తగు చర్యలు తీసుకోవాలని కోరారు.వీరి ఫిర్యాదు మేరకు కోరుట్ల ఆర్డీవో కార్యాలయంలో వృద్ధుల సంరక్షణ కింద కేసు దాఖలు చేశామని వేధింపులు మానక పోతే 3 మాసాల జైలు శిక్షతో పాటు జరిమానాకు వారు చట్ట ప్రకారం గురువుతారని సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ కౌన్సెలింగ్ అధికారి పిసి హన్మంత రెడ్డి లు పేర్కొన్నారు

# ఎస్ఐ ని సన్మానించిన బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు



ఖానాపూర్, జూలై 8(వుదయం విలేకరి) ఖానాపూర్ నియోజకవర్గం,ఉట్నూర్ ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన కొట్టే ప్రవీణ్ ను బి ఆర్ ఎస్ వి జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ కొట్టే ప్రవీణ్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలని కోరారు.ఉట్నూర్ మండల ప్రజలకు పోలీసు శాఖ నుండి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అందుబాటులో ఉండి మంచి సేవలు అందిస్తామని తెలిపారు.పోలీసు శాఖకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పొన్నం సాయి కుమార్, సూర్యకాంత్, యాదవ్ కిరణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ రఘునందన్ రావును పరామర్శించిన బీజేవైఎం అధ్యక్షులు తాళ్లపల్లి ప్రవీణ్ గౌడ్



న్యూస్ కొండపాక జూలై 8 (వుదయం ప్రతినిధి): కాలికి శస్త్ర చికిత్స జరుపుకున్న ఎంపీ రఘునందన్ రావును అతని నివాసంలో మంగళవారం రోజు కలిసి పరామర్శించారు బిజెవైఎం అధ్యక్షుడు తాళ్లపల్లి ప్రవీణ్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేవైఎం సభ్యులు.ఈ సందర్భంగా ఎంపీ వారితో మాట్లాడుతూ వచ్చే స్థానిక ఎలక్షన్ల లో ప్రతి ఒక్కరు మండల కేంద్రవ్యాప్తంగా అభ్యర్థులుగా పోటీలో నిలబడాలని చెప్పారన్నారు . కాలికి జరిగిన గాయాలు మానగానే మన కార్యకర్తల అందరికీ అందుబాటులో ఉంటానని చెప్పాడన్నారు. ఎంపీ ని కలిసిన వారిలో వివిధ మండల బీజేవైఎం అధ్యక్షులు రాజ్ కుమార్, కిట్టు యాదవ్, సాయికుమార్, నవీన్ పాల్గొన్నారు

# ఓపెన్ టెన్త్ ,ఓపెన్ ఇంటర్ అడ్మిషన్లకు మిగిలింది రెండు రోజులే.

-లక్ష్య డిస్టెన్స్ అకాడమీ కోఆర్డినేటర్ అనంతుల సతీష్.



కోదాడ టౌన్ జూలై 8(వుదయం) తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఓపెన్ టెన్త్ ఇంటర్ అడ్మిషన్లు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా జులై 11 వరకు మాత్రమే ఉన్నదని లక్ష్య డిస్టెన్స్ ఎడ్యుకేషన్ అకాడమీ కోఆర్డినేటర్ అనంతుల సతీష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.అనంతరం సతీష్ మాట్లాడుతూ చదువు మధ్యలో మానేసినా పదవ తరగతి పూర్తి చేసుకునే అవకాశం ఉందన్నారు. పది పాస్ అయిన వారు ఇంటర్ ఒక్క సంవత్సరంలో పూర్తి చేసుకునే అవకాశం ఉన్నదని చెప్పారు. ఇంటర్లో గ్రూపులు ఎంపీసీ, బై పిసి, సిఇసి సైన్స్, ఆర్ట్ ఇంగ్లీషు తెలుగు మీడియాలలో అడ్మిషన్లు పొందవచ్చు అని తెలిపారు.మరిన్ని వివరాలకి లక్ష్య డిస్టెన్స్ అకాడమీ బ్రిలియంట్ స్కూల్ పక్కన నయా నగర్ కోదాడ ఫోన్ నెంబర్లు 9542 10 7771, 7981 528312 సంప్రదించాలని కోరారు.

# స్టడీ చేర్లను బహుకరించిన ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి



కరీంనగర్ జూలై 8 (వుదయం ప్రతినిధి) : కరీంనగర్ జిల్లా పరిపాలనాధికారి గౌరవనీయులు శ్రీమతి పామెలా సత్పతి, ఐఏఎస్ గారికి, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వి. నరేందర్ రెడ్డి గారు వారి జన్మదినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చేయుతకై స్టడీ చేర్లను ప్లాంక్స్ బహుకరించారు

# బీమా చెక్కు అందజేత.



బాధిత కుటుంబా నికి అండగా నిలిచిన ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ మెట్ పల్లి జూలై 08 (వుదయం విలేఖరి) మెట్ పల్లి మండలం సత్తక్కపల్లి గ్రామంలో బక్కశెట్టి స్వామి ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ ప్రెసిడెంట్ క్లబ్ మెంబర్ బైన ప్రశాంత్ వద్ద స్మార్ట్ ఫార్చ్యూన్ బిల్డర్ ప్లాన్ తీసుకున్నారు ఇటీవల ప్రమాదవశాత్తు బక్కశెట్టి స్వామి హార్ట్ స్టోక్ (గుండెపోటు) తో మృతి చెందిగా పాలసీ పై ఉన్న ఇన్సూరెన్స్ కవరేజ్ 20 లక్షల 21 వేల రూపాయలను నామిని అయిన అతని భార్య బక్కశెట్టి రాజేశ్వరి కి మంగళవారం చెక్కును అందించిన ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ డివిజనల్ సేల్స్ మేనేజర్ మూల అనిల్ ట్రెజరరీ మేనేజర్ మహమూద్ ఎల్ఎం ప్రెసిడెంట్ క్లబ్ మెంబర్ బైన ప్రశాంత్ ఈ కార్యక్రమంలో డివిజనల్ సేల్స్ మేనేజర్ మూల అనిల్ ట్రెజరరి మేనేజర్ మహమూద్ ప్రెసిడెంట్ క్లబ్ మెంబర్ ఎల్ఎం బైన ప్రశాంత్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అవాజ్ రాష్ట్ర సభల పోస్టర్ ఆవిష్కరణ



గద్వాల జూలై 08 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలో ఈనెల 13, 14 వ తేదీల్లో జరుగనున్న ఆవాజ్ రాష్ట్ర మహాసభల కోసం గద్వాలలోని పారడైజ్ ఫంక్షన్ హాల్ నందు మంగళవారం సాయంత్రం పోస్టర్ల ఆవిష్కరణ జరిగింది. మైనార్టీల హక్కుల కోసం లౌకికవాద పరిరక్షణ కోసం ప్రజాస్వామ్య విలువల కోసం జరుగుతున్న ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ గత వారం రోజులుగా వివిధ పార్టీల నాయకులు ఆయా ప్రజా సంఘాలు ఆవాజ్ కమిటీకి మద్దతు ప్రకటిస్తూ పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. అందులో భాగంగా మంగళవారం పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈనెల 13వ తేదీన గద్వాల పట్టణంలో భారీ ర్యాలీ అనంతరం తేరు మైదానంలో బహిరంగ సభ ఉంటుందని వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఆవాస్ కమిటీ రాష్ట్ర నాయకులు పేర్కొన్నారు. జిల్లాలోని ప్రజాస్వామిక వాదులు మైనార్టీలందరూ కలిసి రావలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సభకు ఆయా పార్టీల ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, వివిధ పార్టీల ఇంచార్జిలు హాజరు కానున్నారు. పెద్ద ఎత్తున జరగనున్న సభకు అధిక సంఖ్యలో ప్రజలందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ సభల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి జబ్బర్, అతికుర్ రెహమాన్, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకటరాములు, జేఏసీ నాయకులు మధుసూదన్ బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరి ముహమ్మద్ రహమతుల్లా, సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకట స్వామి, టీపీఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్ శంకర ప్రభాకర్, టవర్ మక్బూల్, గట్టు నరసింహులు, ఉప్పేర్ నరసింహ, కొత్తపల్లి సుబాన్, ఇక్బాల్, కృష్ణయ్య, యూనుస్, ఏజస్, మొహమ్మద్, మాజ్, నవాజ్, తోఫిక్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వాహనాలకు అనుమతి ఇవ్వాలంటూ ఎంపీకి వినతి



జన్నారం, జూలై 8(వుదయం విలేఖరి) జన్నారం మండలం మీదుగా భారీ వాహనాల రాకపోకలకు అనుమతిని ఇవ్వాలంటూ ఆదిలాబాద్ ఎంపీ గోడం నాగేష్ కు జన్నారం మండల వాసులు వినతి పత్రం అందజేశారు.మంగళవారం రోజున వారు అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నాగేష్ ను కలిసి జన్నారం మండలం మీదుగా భారీ వాహనాల రాకపోకలను అనుమతించాలని, అలాగే నాలుగు వరుసల రహదారి నిర్మాణం కోసం కృషి చేయాలని వినతి పత్రం సమర్పించారు.దీనికి ఎంపీ సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమకారుడు శ్రీరాముల భూమా చారి, అటవీ సంరక్షణ ఉద్యమకారుడు ముత్తె శ్రీనివాస్, ఉద్యమకారులు షేక్ అక్బర్, బీజేపీ ఎస్ టీ మోర్చా జిల్లా అధ్యక్షులు అజ్మీరా బద్రీనాథ్, ఏబీవీపీ విద్యార్థి నాయకులు పందిరి మనీష్ పాల్గొన్నారు.

# ప్రతి సంక్షేమ పథకంలో వైయస్సార్ బతికే ఉంటాడు.

-కాంగ్రెస్ పార్టీ టేకుమట్ల మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్.

-ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు.

-ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్.



జులై 8 భూపాలపల్లి (వుదయం ప్రతినిధి): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆయన ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకంలో చిరంజీవిగా బతికే ఉన్నాడని కాంగ్రెస్ పార్టీ టేకుమట్ల మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్.అన్నారు.వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను మండలంలోని వెలిశాలలో కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి అశోక్ మాట్లాడుతూ. ఎంబిబిఎస్ పూర్తిచేసి వైద్య సేవ చేయాలను చేస్తూ ఎంతోమంది ప్రాణాలు కాపాడిన ఆయన,క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలు సరైన లబ్ధిదారులకు అందుతలేవని 1978 లో రాజకీయాల్లోకి వచ్చి ఎమ్మెల్యేగా గెలిపించిన ఆయన ఓటమి లేకుండా 2004,2009 లో రెండుసార్లు సీఎం అయ్యే వరకు ప్రజల గుండెల్లో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. 2003 లో ప్రతిపక్ష నేతగా 1,467 కిలోమీటర్ల పాదయాత్ర చేస్తూ, రైతుల కష్టాలు ప్రజా సమస్యలను తెలుసుకుని, 2004 లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి అయ్యారు. ముఖ్యమంత్రి కాగానే,రైతుల కోసం రైతు రుణమాఫీ,ఉచిత విద్యుత్తు,జలయజ్ఞం పేరుతో నీటి ప్రాజెక్టులు చేపట్టడంతో పాటు, ఇంట్లో లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించాడు. నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అంది ఎందుకు ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టి కోట్లాది రూపాయల వైద్యాన్ని నిరుపేదలకు అందించి ప్రాణాలు నిలబెట్టి, ప్రతి ఆసుపత్రికి అంబులెన్స్ లని ఏర్పాటుచేసి ప్రభుత్వ విద్యన ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. విద్యను సైతం కార్పొరేట్ స్థాయిలో అందించేందుకు ఫీజు రియంబర్స్మెంట్ పథకం ద్వారా గ్రామీణ ప్రాంత నిరుపేద విద్యార్థులను విద్యావంతులుగా తీర్చగలిగారు.సంక్షేమ సారథిగా, ప్రజా సేవకుడిగా రెండు తెలుగు రాష్ట్రాల్లో వైయస్సార్ చెరగని ముద్ర వేసుకో గలిగారన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్.ఉపాధ్యక్షుడు వీరేశం. జిల్లా నాయకులు దొంతుల శ్రీనివాస్.పొన్నం సాంబయ్య.శాస్రాల కిరణ్.మండల జిల్లా నాయకులు.గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వైయస్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న నాయకులు



న్యూస్ కొండపాక జూలై 8 (వుదయం ప్రతినిధి) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ముఖ్యమంత్రి, ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, సర్పంచ్ ల ఫోరమ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు చిట్కూల్ మహిపాల్ రెడ్డి ల పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం రోజు కొండపాక మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకుని అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేశం, ఆత్మ కమిటీ డైరెక్టర్ పబ్బోజు వీర బ్రహ్మం, ఐఎన్ టియుసి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్, అంకిరెడ్డిపల్లిమాజీ ఉప సర్పంచ్ నర్సింగా రావు,తిమ్మారెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు బ్రహ్మం, సీనియర్ నాయకులు నాగరాజు, బిక్షపతి, ఎన్ఎస్ యుఐ జిల్లా కార్యదర్శి కొమ్ము భాను చందు, యూత్ కాంగ్రెస్ మండల్ వైస్ ప్రెసిడెంట్ కుంచెం రవి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కిషన్, నాయకులు సంజీవ్, రవితేజ,సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ జయంతి వేడుకలు.

-తరాలు మారిన ఆయన పాలను ఎవరూ మరువలే..
-కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్



కోరుట్ల జూలై 08 (వుదయం ప్రతినిధి) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను కోరుట్ల పట్టణంలో గల జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల పెన్నిధి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తరాలు మారిన ఆయన పాలనను ఎవరు మర్చిపోలేదన్నారు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా చేసిన కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఆరోగ్యశ్రీ ఫీజు రియంబర్స్మెంట్ జలయజ్ఞం రైతు రుణమాఫీ పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడమే కాకుండా విద్యుత్ రంగం రోడ్ల అభివృద్ధికి మొదటి ప్రాధాన్యతను ఇచ్చారని కొనియాడారు ఆయన 29 సంవత్సరాలకే అసెంబ్లీలో పులివెందుల నుండి అడుగుపెట్టారని 1983లో అంటే కేవలం 35 సంవత్సరాల వయసుగల ఆయన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టిన నాయకుడుగా చరిత్ర సృష్టించాలన్నారు ఐదు సార్లు ఎమ్మెల్యేగా నాలుగుసార్లు ఎంపీగా గెలిచి పార్టీ అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న తాను మాత్రం పదవిలోనే కొనసాగాడని అలాగే 2004 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడానికి ముఖ్య పాత్ర పోషించి ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించారన్నారు అనంతరం ఆయన ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలుపరచి ప్రజల గుండెల్లో ఒక చేదరని ముద్ర వేసుకున్న గొప్ప నాయకుడని తెలిపారు ఈ కార్యక్రమంలో తిరుమల గంగాధర్ తో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఎ నయీమ్ మ్యాకల నర్సయ్య చిటిమెల్లి రంజిత్ కుమార్ గుప్తా కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు వసి ఉర్ రహమాన్ వసీం పట్టణ నాయకులుఆడెపు మధు వెంకటేశ్వర దేవాలయ అధ్యక్షులు ఎతిరాజం నర్సయ్య ధర్మకర్తలు నేతి శ్రీనివాస్ కటుకం దివాకర్ గోడికె రాములు కోట గంగాధర్ రిజ్వాన్ పాషా చిట్యాల లక్ష్మీనారాయణ పెండెం రమేష్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మహానేత జనహృదయనేత జయంతి ఉత్సవ వేడుకలు

కోరుట్ల జూలై 08 (వుదయం ప్రతినిధి) డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కథలాపూర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజ్ ఆధ్వర్యంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను నిర్వహించారు ఇందులో భాగంగా ముందుగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తొట్ల అంజయ్య లు మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జనం కోసమే పుట్టిన నాయకుడని ఆయన 29 సంవత్సరాలకే అసెంబ్లీలో పులివెందుల నుండి అడుగు పెట్టాడని 1983లో అంటే కేవలం 35 సంవత్సరాల వయసు లో ఆయన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి పగ్గాలు చేపట్టిన నాయకుడిగా చరిత్ర సృష్టించారని ఐదుసార్లు ఎమ్మెల్యేగా నాలుగుసార్లు ఎంపీగా గెలిచి పార్టీ అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న తాను మాత్రం పదవిలోనే కొనసాగాడని 2004 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడానికి ముఖ్యపాత్రను పోషించి ఆయన ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించారు ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించిన మరుక్షణమే, ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఉచిత విద్యుత్ ఫైల్ పై మొదటి సంతకం చేయడం జరిగిందన్నారు అప్పటివరకు ఉన్న విద్యుత్ బకాయిలను ఒకే సమయంలో మొత్తం మాఫీ చేయడం జరిగిందని ముఖ్యమంత్రి అయిన మరుక్షణం నుండి ఆయన నిరంతరం ప్రజల క్షేమం కోసం రైతుల అభివృద్ధికై బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకై పాల్పడుతూ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అందులో ఉచిత విద్యుత్ ఫీజు రియంబర్మెంట్ జలయజ్ఞం పేరిట ప్రాజెక్టుల నిర్మాణం రెండు రూపాయలకే కిలో బియ్యం రాజీవ్ యువశక్తి పేరిట యువతకు ఉపాధి కల్పన మహిళలకు పావలా వడ్డీ రుణాలు బడిబాట గ్రామీణ ఉపాధి సంక్షేమ పింఛన్లు ఇలా చెప్పుకుంటూ పోతే ఆయన నిత్యం ప్రజలకు మేలు చేసే ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారన్నారు ముఖ్యంగా ఆయన ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి ప్రజలలో చిరస్థాయిగా చిరస్మరణీయుడిగా మహానేతగా ఎదిగారని అప్పుడు ఆయన ప్రవేశపెట్టిన పథకాల ఫలాలను ఇప్పటికీ ప్రజలు పొందుతూనే ఉన్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు అనంతరం స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు ఇట్టి జయంతి వేడుకల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ పుండ్ర నారాయణరెడ్డి మున్నూరు కాపు జగిత్యాల జిల్లా అధ్యక్షులు చెదలు సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెలిచాల సత్యనారాయణ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పులి ప్రసాద్ కథలాపూర్ మండల ఉపాధ్యక్షులు వేగ్గారపు శ్రీహరి మండల కార్యవర్గ సభ్యులు జవ్వాజి రవి ఎస్సీ సెల్ అధ్యక్షులు పంబాల శంకర్ బీసీ సెల్ అధ్యక్షులు లింగ గౌడ్ ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆకుల సంతోష్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి రాధాకృష్ణ ఎండి ఆఫీస్ లింగారావు అంగ మహేష్ బోదాసు నర్సయ్య ఎండి మొయినుద్దీన్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున హాజరై జయంతి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు



# వన మహోత్సవంలో భాగంగా ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలి.



కోరుట్ల జూలై 08 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ స్వయంగా మొక్కలు నాటారు మహిళా సంఘాల సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని మనిషికి ఒక మొక్క అనే నినాదంతో మొక్కలు నాటారు అనంతరం మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ వన మహోత్సవం -2025 కార్యక్రమాన్ని సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారని ప్రతి ఆడబిడ్డ ఇంట్లో కనీసం రెండు మొక్కలైనా నాటాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారన్నారు ప్రతి ఆడబిడ్డ రెండు మొక్కలు నాటితే రాష్ట్రం ఆకుపచ్చ తెలంగాణగా మారుతుందన్నారు మనం చెట్టును కాపాడితే చెట్టు మనల్ని కాపాడుతాయన్నారు ఆడబిడ్డలు ఇంట్లో పిల్లలను పెంచుతున్నట్టుగానే ఇంటి ఆవరణలో కనీసం రెండు మొక్కలను నాటాలని ప్రకృతిని మనం కాపాడుకుంటే ప్రకృతి మనల్ని కాపాడుతుందని అనుభవంతో నేర్చుకున్న పాఠాలు అమ్మ పేరు మీద పిల్లలు మొక్కలు నాటాలన్న తరహాలోనే పిల్లల కోసం అమ్మ కూడా రెండు మొక్కలు నాటాలని అలా చేస్తే తెలంగాణ మొత్తం హరితవనంగా మారుతుందన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ అకౌంటెంట్ ఆఫీసర్ శివ కుమార్ ఇన్చార్జి రెవెన్యూ ఆఫీసర్ క్రాంతి కుమార్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్ మెప్మా సిబ్బంది టిఎంసి శ్రీరాం సిఓ లు సంధ్యా గంగారాణి మహిళా సంఘాల సభ్యులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు.

-జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్
-2 మీటర్ల ఎత్తు కంటే చిన్న మొక్కలు నాటవద్దు.

జగిత్యాల జూలై 08 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని చేగ్యాం గ్రామంలో డిఆర్డిఎ ఆధ్వర్యంలో మాస్ ప్లాంటేషన్ వన మహోత్సవంలో కార్యక్రమంలో మంగళవారం నిర్వహించగా ఇట్టి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఈ సత్యప్రసాద్ పాల్గొని చెగ్యాం గ్రామపంచాయతీలోని రైతు వేదిక దగ్గర దాదాపు10 ఎకరాల స్థలంలో మాస్ ప్లాంటేషన్ ప్రజలు స్కూల్ పిల్లలు ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటడం జరిగింది వనమహోత్సవం కార్యక్రమం క్రింద మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తెలిపారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమం క్రింద మన జిల్లాలో ప్రస్తుత సంవత్సరం 47లక్షల పైగా మొక్కలు నాటడం లక్ష్యంగా నిర్దేశించామన్నారు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు ప్రతి శాఖ మొక్కలు నాటడం కొరకు స్థలాల ఎంపిక జూన్ 30 వరకు పూర్తి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు మొక్కలు నాటడం తో పాటు వాటి సంరక్షణకు అవసరమైన ట్రీ గార్డ్ కర్ర మొదలైన ఏర్పాట్లు చేయాలన్నారు ప్రతి శాఖ ఏ మొక్కలు నాటుతున్నామో స్పష్టమైన రికార్డు మెయింటైన్ చేయాలన్నారు 2 మీటర్ల ఎత్తు ఉండేటట్లు చూడాలన్నారు అదేవిధంగా విద్యుత్ వైర్లు స్తంభాల కింద మొక్కలు నాటొద్దని అధికారులకు జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆదేశించారు ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ డిఆర్డిఓ రఘువరన్ డిసిఓ మనోజ్ కుమార్ మండల్ ఇన్చార్జి ఎమ్మార్వో శేఖర్ ఎంపీడీవో శ్రీనివాస్ ఏఎంసీ చైర్మన్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు



# బూత్ స్థాయి అధికారులకు ఓటర్ జాబితా శిక్షణ కార్యక్రమం.



ధర్మసాగర్ జూలై 08 (వుదయం ప్రతినిధి) హనుమకొండ జిల్లా, ధర్మసాగర్ మండలంలో ఓటర్ల జాబితా నిర్వహణ పై అవగాహన కల్పించేందుకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ధర్మసాగర్ మండలంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో బూత్ స్థాయి అధికారులకు( బిఎల్ ఓ) లకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఘనపూర్ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) శ్రీ డి.యస్. వెంకన్న హాజరై, శిక్షణా తరగతులను పర్యవేక్షించారు. కార్యక్రమాన్ని ధర్మసాగర్ తహసీల్దార్ శ్రీ గుత్తికొండ సదానందం ఆధ్వర్యంలో నిర్వహించగా, నాయబ్ తహసీల్దార్ శ్రీ సంతోష్ , మండల గిర్దావర్లు స్పందన, అనిత కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మాస్టర్ ట్రైనర్స్ శ్రీ బండ రమేష్ మరియు శ్రీ రాజేందర్ లు బూత్ స్థాయి అధికారులకు ఓటర్ జాబితా నవీకరణ, నమోదులో జాగ్రత్తలు, తప్పుడు నమోదుల తొలగింపు, ఓటర్ల వివరాలు నమోదు విధానం వంటి అంశాలపై సవివరంగా శిక్షణ ఇచ్చారు. శిక్షణ అనంతరం బిఎల్ఓల కోసం ఒక ఆన్లైన్ పరీక్ష కూడా నిర్వహించబడింది. ధర్మసాగర్ మండల పరిధిలోని అన్ని బూత్ లెవెల్ అధికారులు ఈ శిక్షణా తరగతుల్లో చురుకుగా పాల్గొన్నారు. ఎన్నికల విధుల్లో సమర్థతతో పనిచేయడానికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడనుందని అధికార వర్గాలు తెలిపారు.

# ఇందిరా మహిళా శక్తి సంబరాలు.





ధర్మసాగర్ జూలై 08 (వుదయం ప్రతినిధి) హనుమకొండ జిల్లా, ధర్మసాగర్ మండలం కేంద్రంలో ని మహిళా గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఏపిఎం అనిత అధ్యక్షతన ఇందిరా మహిళా శక్తి సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఆర్డిఏ శ్రీనివాస్ పాల్గొని మహిళా సభ్యులకు మహిళా గ్రామైక్య సంఘాల ద్వారా సాధించిన అభివృద్ధిని , రాబోయే కాలంలో సాధించే లక్ష్యాలను గూర్చి చర్చించారు. మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనిల్ కుమార్ గ్రామ సీఏ లు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం.

-సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ.
-ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్

జగిత్యాల జూలై 08 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ మండలం నర్సింగపూర్ గ్రామంలో 35 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం 13 లక్షల ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల తో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అంతకుముందు గ్రామంలో పోచమ్మ హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు మాస్టర్ ప్లాన్ తో రైతుల భూములకు ఎట్టి పరిస్థితుల్లో నష్టం కానివ్వమని కొందరు స్వలాభం కోసం రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తారని వారి మాటలు నమ్మవద్దన్నారు జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని గ్రామ అభివృద్ధి కి మరిన్ని నిధులు మంజూరు చేస్తానన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలో రేషన్ కార్డు లు మంజూరు చేశామని ప్రజల ఆహార భద్రత అమలుకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఉచిత కరెంట్ సబ్సిడీ సిలిండర్ ఉచిత బస్ మహిళ సంఘాల ఆర్థిక బలోపేతం అనేక కార్యక్రమాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని మెడికల్ కాలేజీ నిర్మాణ పనులకు 20 కోట్ల నిధులు మంజూరు చేయటం జరిగిందన్నారు 50 కోట్లతో జగిత్యాల పట్టణం అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అర్బన్ హౌసింగ్ కాలనికి 20 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని 5 కోట్లతో టిఆర్ నగర్ వద్ద ఏటీసీ కేంద్రం నిర్మాణం దాదాపు పూర్తయిందని యువత ఉపాధికి వృత్తి నైపుణ్యానికి చాలా ఉపయోగం అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి ఎమ్మార్వో శ్రీనివాస్ ఏ ఈ రాజమల్లయ్య సీనియర్ నాయకులు ముసుకు ఎల్లారెడ్డి పాలేపు రాజేంద్ర ప్రసాద్ బాల ముకుందం నారాయణ రెడ్డి మాజీ సర్పంచులు గద్దం సరోజన మల్లారెడ్డి జగడం నరేష్ గంగాధర్ నక్కల రవీందర్ రెడ్డి నరేష్ రాజేశ్వర్ రెడ్డి ప్రకాష్ అంకం సతీష్ నాయకులు తిరుపతి కూడుకల లక్ష్మణ్ రాజనర్సయ్య మాజీ ఉప సర్పంచ్ చంద్రయ్య కాంతమ్మ గ్రామ మండల నాయకులు అధికారులు మహిళలు రైతులు తదితరులు పాల్గొన్నారు



# వైస్సార్ సేవలు చిరస్మరణీయం.

మెట్ పల్లి జూలై 08 (వుదయం విలేఖరి) వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ ఆదేశాల మేరకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జయంతి వేడుకలను నిర్వహించారు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం పలువు కాంగ్రెస్ ఈనాయకులు మాట్లాడుతూ తెలంగాణను భారత దేశంలోనే గొప్ప నగరంగా తీర్చిదిద్దిన మహా నాయకుడు ఎండాకాలం పంటలు నీళ్లు లేక సరిగా పండుతలేవని ఆలోచించి వరద కాలువ అనే ఒక బ్రహ్మాండమైన కాలువను తవ్వించిన మహా నాయకుడు అందుకే ఈనాడు ప్రతి ఇంట్లో వైయస్సార్ ఫోటో ఉంది అంటే అది ఆయన చేసినటువంటి గొప్ప పనుల వల్లే అని అన్నారు ప్రధానంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దిన్ పాషా రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందే మారుతి బాపూజీ కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ అమ్ముల పవన్ యూత్ నాయకులు బైండ్ల శ్రీకాంత్ కోరే రాజు కుమార్ కోట మహేష్ నవీన్ గోవి శీను రాకేష్ తదితరులు పాల్గొన్నారు



# మంత్రి వివేక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జువాడి కృష్ణారావు

కోరుట్ల జూలై 08 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డ వివేక్ వెంకటస్వామి ని హైదరాబాదులోని సచివాలయ నూతన చాంబర్లో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు లు మర్యాదపూర్వకంగా కలిశారు



# ఉత్తమ ప్రతిభ కనబరిచిన జ్ఞానోదయ డిగ్రీ కళాశాల విద్యార్థిని.

-విద్యార్థిని అభినందించే శాలువాతో సన్మానించిన కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్




మెట్ పల్లి జూలై 08 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ జ్ఞానోదయ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆధ్వర్యంలో కళాశాలకు చెందిన విద్యార్థిని ఫిదా నాజ్రంకు ఐసెట్ లో ఎంబీఏ ఎంసీఏ ప్రవేశ పరీక్షలో కోరుట్ల నియోజకవర్గంలో 2076 ర్యాంకు సాధించడంతో కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ అధ్యాపక బృందం విద్యార్థిని అభినందించి శాలువాతో సన్మానించారు అనంతరం వారు మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థిని అద్భుతంగా ర్యాంకు సాధించడం చాలా సంతోషకరమన్నారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకట కుమార్ వైస్ ప్రిన్సిపాల్ రాజు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఎల్ జీ రామ్ హెల్త్ కేర్ సొసైటీ అపోలో రీచ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్.

-సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం.
-ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్

జగిత్యాల జూలై 08 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ శుభమస్తు ఫంక్షన్ హాల్ టౌన్ హాల్ లో ఎల్ జీ రామ్ హెల్త్ కేర్ సొసైటీ అపోలో రీచ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్ లో పాల్గొన్న జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఎమ్మెల్సీ ట్రస్ట్ ఫౌండర్ ఎల్ రమణ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు చేయటం అభినందనీయమని తాను మొదట్లో ట్రస్టు సభ్యుల్లో ఒకర్ని అని గుర్తు చేశారు సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న వారు సేవా కార్యక్రమాలు చేయటం వల్ల ప్రజల్లో గుర్తింపు పొందుతారని తెలంగాణ రాష్ట్రంలో విద్య వైద్యానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటి ప్రాధాన్యత కల్పిస్తున్నారన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేందర్ రావు ముప్పాళ్ళ రామచందర్ రావు ముస్కు ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువాల జ్యోతి లక్ష్మణ్ గిరి నాగభూషణం ట్రస్టు సభ్యులు గట్టు సతీష్ సాగర్ రావు బాలే శంకర్ మల్లారెడ్డి రాము తదితరులు పాల్గొన్నారు

